క్లుప్తంగా

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శ



హాస్పటల్‌లో చంద్రమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఏలూరు చైత్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కలపర్రు గ్రామానికి చెందిన కొలమాటి చంద్రమ్మను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందించాలని డాక్టర్లను కోరారు.

ఉంగుటూరు తహసీల్దార్ బదిలీ



వెంకటరమణ

ఉంగుటూరు: స్థానిక తహసీల్దార్ వెంకటరమణ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి బదిలీ అయ్యారు. ఆయన ఇక్కడ ఏడాదిన్నర సమయం పనిచేశారు. జిల్లా స్థాయి స్పందన నారాయణపురంలో నిర్వహించారు. రామచంద్రపురం చెరువు వివాదాన్ని పరిష్కరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు గొల్లగూడెం ఆక్రమణలను తొలగించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి కృషి చేశారు.

ఎంపీడీఓ ప్రేమాన్విత బదిలీ



ప్రేమాన్విత

ఉంగుటూరు : స్థానిక ఎంపీడీఓ ప్రేమాన్విత బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆమె కృష్ణా జిల్లా మచిలీపట్నం దగ్గరలోని గూడూరు ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. ప్రేమాన్విత ఒక్కడ తొలి ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సచివాలయాలు, ఆర్‌బీకే భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడానికి, జగన్నన్న ఆరోగ్య సురక్ష, ఆడుదాం ఆంధ్ర తదితర కార్యక్రమాల విజయవంతానికి కృషిచేశారు.

గోపినాథపట్నంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

ఉంగుటూరు: గోపినాథపట్నం గ్రామంలో మండలం పరిషత్ నిధులు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. దళితవాడలో 80 మీటర్ల మేర రోడ్డు నిర్మిస్తామన్నారు. సర్పంచ్ పుచ్చకాయల విష్ణుమూర్తి, వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మణరావు పాల్గొన్నారు.


ఇండెంట్ ప్రకారమే కోడిగుడ్లు తీసుకోవాలి



చానమిల్లిలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంఈఓ రాంబాబు

నిడమర్రు: జగనన్న గోరుముద్దకు సంబంధించిన ఇండెంట్ ప్రకారమే కోడిగుడ్లు తీసుకోవాలని ఎంఈఓ కె.రాంబాబు అన్నారు. గురువారం చానమిల్లి జెడ్పీహెచ్ స్కూల్, ప్రాథమిక స్కూల్స్‌లో జగనన్న గోరుముద్ద అమలును తనిఖీ చేశారు. తొలుత ఐఎంఎంఎస్ యాప్‌లో రోజు ప్రకారం ముందుగా నమోదు చేసిన కోడిగుడ్లు, చిక్కీలు, బియ్యం తీసుకోవాలన్నారు. ఎక్కువా లేదా తక్కువ తీసుకుంటే డీఈఓ కార్యాలయానికి సంజాయిషీ చెప్పాల్సి వస్తుందని ప్రధానోపాధ్యాయులను హెచ్చరించారు. జగనన్న గోరుముద్దలో మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు రుచి చూసి హాజరైన ప్రతి విద్యార్థీ భోజనం చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం ఎర్రంశెట్టి శేష గిరిరావు తదితరులున్నారు.

పెదవేగి ఎస్సైగా రాజేంద్రప్రసాద్



పెదవేగి : పెదవేగి ఎస్సైగా వి.రాజేంద్రప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా కోడూరు నుంచి రాజేంద్రప్రసాద్ బదిలీపై వచ్చారు. ఆయనకు పెదవేగి ఏఎస్సై జోసెఫ్, రైటర్ ఫల్గుణ, హెడ్ కానిస్టేబుల్స్ శ్రీకాంత్, శ్రీనివాసరావు, పీసీలు వెంకట్, ప్రసాద్, నాగరాజు, వెంకన్న, రవి, కృష్ణప్రసాద్, భద్రం తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, స్వాగతం పలికారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ఎం.లక్ష్మణ్ పశ్చిమగోదావరి జిల్లా ఉండి స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

వేలాదిగా తరలి వెళ్లేందుకు 'సిద్ధం' కండి

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



పూళ్ల : సొసైటీ వద్ద సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: దెందులూరు బైపాస్ వద్ద సహారా ప్రాంగణంలో ఈనెల 3వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సిద్ధం ఎన్నికల సమర శంఖారావం ప్రాంతీయ సదస్సు విజయవంతానికి వైఎస్సార్ సీపీ శ్రేణులంతా కదలిరావాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపు నిచ్చారు. ఈ మేరకు పూళ్ల సొసైటీ ప్రాంగణం వద్ద గురువారం పార్టీ పూళ్ల, దుద్దేపూడి, కోడూరుపాడు, ఎంఎంపురం, సాయన్నపాలెం గ్రామాల నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ దెందులూరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే సభకు ప్రతి గ్రామం నుంచీ ప్రజలు వేలాదిగా తరలివచ్చి చరిత్ర సృష్టించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేశారని వివరించారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి పథకంలోను మానవత్వం ఉందని, ప్రతి గుండె జగనన్న సభకు రావాలని ఎదురు చేస్తోందని వివరించారు. ప్రతి పథకాన్ని ఇంటింటికీ చేర్చారని, ఓటు అడిగే దమ్ము, ధైర్యం జగనన్న సైన్యానికే దక్కుతుందని చెప్పారు. జగనన్నను రెండోసారి సీఎం అయ్యే వరకూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలను తుంగలోతొక్కారని విమర్శించారు. సమావేశంలో ఎంపీపీ కనమాల రామయ్య, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సర్పంచులు దాయం సుజాత, మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గొండు కృష్ణ చైతన్య, గంటా శ్రీనివాస్, పాల్నాటి శ్రీనివాస్, జగన్‌సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటకృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నాయకులు పుప్పాల రామ్మోహనరావు, పుప్పాల బుజ్జులు, పచ్చా బాబి, కేతినీడి విశ్వేశ్వరరావు, బొల్లారపు పవన్, రామిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గణపవరం : సిద్ధం పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే వాసుబాబు, నాయకులు



నిడమర్రు : సిద్ధం పోస్టర్ విడుదల చేసిన పుప్పాల కన్నబాబు

సీఎం సభను విజయవంతం చేద్దాం

గణపవరం: రానున్న ఎన్నికల సంగ్రామానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ సిద్ధం ఎన్నికల ప్రచార పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ శనివారం ఏలూరులో నిర్వహించే సీఎం ఎన్నికల శంఖారావం సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి భారీగా పార్టీ శ్రేణులు, ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచీ భారీగా జన సమీకరణ చేయాలని పార్టీ నేతలను కోరారు. ఎంపీపీ అర్ధవరం రాము, నిడమర్రు జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధం పోస్టర్ విడుదల

నిడమర్రు: దెందులూరులో ఈనెల 3న నిర్వహించే సీఎం జగన్ సిద్ధం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నిడమర్రు మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సిద్ధం సభ సమాయత్తం సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ మాట్లాడుతూ ఇటీవల భీమిలిలో నిర్వహించిన సిద్ధం సభ విజయవంతమైందన్నారు. అంతకుమించి దెందులూరు సభని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్ధం సభ పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు. వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, గ్రామ సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, వైస్ సర్పంచ్ వెల్లంకి నరేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను తదితరులున్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజాభివృద్ధి



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

గణపవరం: మహిళాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళాభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసి అన్నారు. గురువారం గణపవరంలో నిర్వహించిన బేటీ బచావో.. బేటీపఢావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమన్నారు. ప్రతి ఆడపిల్లనూ చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఆడ పిల్లలకు 18 ఏళ్ల నిండేవరకు వివాహం చేయరాదని, మహిళలను గౌరవించాలని, ఆడ పిల్లలను చదివించాలని నినదించారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యుడు అడపా త్రినాథ్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బావాయిపాలెంలో అభివృద్ధి కార్యక్రమాలు

నిడమర్రు: బావాయిపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయం నూతన భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొనే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి



దొంతవరంలో మాట్లాడుతున్న మరడ మంగారావు



యర్రమళ్లలో వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశం

ఉంగుటూరు: ప్రతిష్టాత్మకంగా ఈనెల 3న నిర్వహించే సీఎం జగన్ సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు పిలుపునిచ్చారు. గురువారం ఉంగుటూరు మండలం నీలాద్రిపురం, నాచుగుంట, వెల్లమిల్లి, బాదంపూడి ,ఉప్పాకపాడు, బొమ్మిడి ,దొంతవరం, రావులపర్రు, రాచూరు, శీతారామపురం, కాకర్లమూడి, వి ఎపురం, కాగుపాడు గ్రామాల్లో సిద్ధం సభ సమాయత్త సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పేరు నిలబెట్టే విధంగా సీఎం సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, పుప్పాల గోపి, బండారు నాగరాజు, యెలిశెట్టి పాపారావు బాబ్జి, పెనుగొండ బాలకృష్ణ, పైడిముక్కల రామకృష్ణ, అడపాశ్రీను, తదితరులు ఉన్నారు.

దెందులూరులో..

దెందులూరు: స్థానిక సహారా గ్రౌండ్స్‌లో ఈ నెల 3న నిర్వహించే సిద్ధం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గొల్ల కిరణ్ కోరారు. గురువారం సహారా గ్రౌండ్స్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సన్నాహక సభ ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో నిర్వహించనుండడం సంతోషంగా ఉందని అన్నారు. లక్షలాది మంది తరలివచ్చే సిద్ధం సభకు బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు, గిరిజనులు, ఓసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాలుగున్నరేళ్లల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతు పలకాలని కోరారు.



సహారా గ్రౌండ్స్‌లో మాట్లాడుతున్న ఘంటా ప్రసాద్, గొల్ల కిరణ్

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ తేజరతన్

పెదపాడు : మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో రాబోయే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ జె.తేజరతన్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాత ఉత్తీర్ణత సాధించాలని, 10 పాయింట్లు సాధించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎంఈఓలు నర్సింహమూర్తి ,డీవీ రమణ మాట్లాడుతూ నాడు నేడు పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రివాల్వింగ్ ఫండ్ పూర్తి స్థాయిలో ఖర్చుచేయాలన్నారు. మధ్యాహ్న భోజనం అమలు పక్కాగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.

సాగులో ఆధునిక పద్ధతులతో మేలు



ఆధునిక పద్ధతుల నమూనాను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

పెదవేగి : వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వెంకటరామన్నగూడెం వైఎస్సార్ విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ డీన్ ఎం మాధవి అన్నారు. పెదవేగి మండలం విజయరాయిలో గురువారం రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. అన్నదాతలను ఉద్యాన శాఖ అధికారులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విశ్వవిద్యాలయానికి చెందిన 30 మంది విద్యార్థులు గ్రామంలోని రైతులతో కలిసి వ్యవసాయ సాగులు అధిక దిగుబడుల సాధన, తెగుళ్ల నివారణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ మాధవి, అసోసియేట్ ప్రొఫెసర్ నలిని, విజయరాయి హార్టికల్చర్ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు ఎం తిరుపతిరెడ్డి, జి.రంగన్న, మాధవి, మండల హార్టికల్చర్ అధికారిణి రత్నమాల, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఏలూరు టౌన్: వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏలూరు రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.స్వామి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏలూరు నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్‌లో గురువారం ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఆటోలు, కార్లు, మోటారు సైకిళ్లపై ప్రయాణించే వారు తప్పకుండా వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. వాహనాల ఫిట్‌నెస్‌ను నిత్యం పరీక్షించుకుంటూ ఉండాలని, వాహన రిజిస్ట్రేషన్, ట్యాక్స్‌లు సక్రమంగా ఉండేలా సరిచూసుకోవాలని సూచించారు. రోడ్డుపై వాహనానికీ వాహనానికీ మధ్య సుమారుగా 20 మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తహసీల్దార్ సోమశేఖర్‌కు పదోన్నతి

ఏలూరు(మెట్రో): ఏలూరు అర్బన్ మండలం తహసీల్దార్ బి.సోమశేఖర్‌కు పదోన్నతి లభించింది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ ఏలూరు జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

అప్పనవీడు విద్యార్థుల ప్రతిభ

పెదపాడు : గత నెల 31 కోనసీమ జిల్లా మండపేటలో మదర్ థెరిస్సా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పెదపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం, డ్యాన్స్ పోటీల్లో తమ సత్తా చాటారు. చిత్రలేఖనంలో 10 మందికి బంగారు పతకాలు, డ్యాన్స్ పోటీల్లో ఏడు బంగారు పతకాలు సాధించారు. వీరిని, వీరికి శిక్షణ ఇచ్చిన రజనీకాంత్‌ను జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామసుందర్, ఎంఈఓ-1, 2లు ఎస్ నర్సింహమూర్తి, డి.వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి అభినందించారు.

పూళ్లలో ఉచిత తరగతులు

భీమడోలు: పూళ్ల గ్రామంలో ఈనెల 2, 3, 4వ తేదీల్లో మోటివేషన్, మెడిటేషన్ ఉచిత తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్‌సీఆర్‌సీ చైర్మన్ నాగ మణికంఠ భీమడోలులో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూళ్ల, ఎంఎం పురం గ్రామాల్లో యువత, పెద్దలకు పూళ్ల పిరమిడ్ స్పిర్చ్యువల్ సొసైటీ, ఎన్‌సీఆర్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎంసీసీ విధులపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విజయరాజు

ఏలూరు(మెట్రో): ఎన్నికల నిర్వహణలో ఎంసీసీ అతి ముఖ్యమైనదని డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు అన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో గురువారం నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల విధానం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) విధులపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, పథక సంచాలకులు విజయరాజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో నిష్పక్షపాతంగా, నిజాయతీగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సోమశేఖర పాల్గొన్నారు.

నేటి నుంచి రివిజన్ టెస్ట్ పరీక్షలు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విజయకేతనం రివిజన్ టెస్ట్-1 పరీక్షలను ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డీఈఓ పి.శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈనెల 2న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు తెలుగు, మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు గణితం, 3న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు హిందీ, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఫిజికల్, నేచురల్ సైన్స్, 5న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఇంగ్లిష్, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు సోషల్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పథకాల అమలు తీరుపై సమీక్ష

ఏలూరు(మెట్రో): విజయవాడ ఏపీ సెక్రటేరియట్‌లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రెవెన్యూ, రీసర్వే మూడో దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, స్త్రీ, శిశు సంక్షేమం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ పథకం, ఆరోగ్యం, వైద్యం , కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పీఆర్డీ, ఎన్ఆర్ఈజీఎస్, కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి, తాగునీరు, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు, సీసీటీవీ ప్రాజెక్టు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో 35,949 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాకు ఇప్పటి వరకు అందిన 3,52,275 కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల్లో 2,62,326 కార్డులు పంపిణీ చేశామన్నారు. డీఎంహెచ్‌ఓ ఎస్ శర్మిష్ఠ, ఐసీడీఎస్ పీడీ పద్మావతి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజీవ్, డీఈఓ శ్యాంసుందర్, డీవీఈఓ బి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

కోటివీరయ్యకు నివాళి

ఏలూరు టౌన్: ఏలూరు కర్ణభక్తుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర నాయకులు శ్రీశైలం, కోటప్పకొండ నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు, 18 ఉపకులాల వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ మాజీ అధ్యక్షుడు శలా కోటివీరయ్య సంతాప సభ నిర్వహించారు. ఏలూరు బాలాజీ నగర్‌లోని శలా నాగ కోటేశ్వరరావు కల్యాణ మండపంలో కమిటీ అధ్యక్షుడు వీరా జగదీష్ ఆధ్వర్యంలో కోటివీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీవర్స్ ఉపకులాల అభ్యున్నతికి, శ్రీశైలం, కోటప్పకొండ నిత్య అన్నదాన సత్రం నిర్వహణలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తమ్మా శివశంకర్, కోటినాధం కనకలింగేశ్వరరావు, నిళ్ల నాగేశ్వరరావు, పొన్నా కోటేశ్వరరావు, సిద్దాని నాగసూర్యనారాయణ, వీరా రమేష్, అందే బసవకోటయ్య, సిద్దాని ప్రసాద్, అందే నాగయ్య, నాగు, జగదీష్, వీరా, సోమసుందరం, సత్యనారాయణ, రుద్రాక్షల కోటి సూర్యారావు, వాసా కుమార్‌రాజా, వీరయ్య కుటుంబ సభ్యులు శలా రాజాబాబు, డాక్టర్ శలా కృష్ణారావు తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు మించిన చదువులు



విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన సర్పంచ్ వెంకటరత్నం

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిని మించిన చదువులు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అని జల్లికొమ్మర సర్పంచ్ కుర్రెళ్ల వెంకటరత్నం అన్నారు. గురువారం జల్లికొమ్మర యూపీ స్కూల్లో 20 మంది 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ చైర్మన్ జనపరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలున్నరేళ్లకుపైగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఐఎఫ్‌బీ ప్యానెల్స్, స్మార్ట్ టీవీల బోధనతో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుందరకుమార్, పి.సౌజన్య, ఎల్ ప్రసాదరావు, బి.శ్రీదేవి, సీహెచ్ లీలాగోపాల్, సరస్వతి, రమేష్ తదితరులున్నారు.

KVB Karur Vysya Bank | ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఆకివీడు బ్రాంచ్, హెచ్ నెం.1-45/1. పేరూరి ప్లాజా, మెయిన్ రోడ్, ఆకివీడు, ఆంధ్రప్రదేశ్-534235. మొబైల్ నెం.9100248787

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) అనుబంధంతో చదువుబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] తేది. 14-03-2024 న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది. [illegible]

క్ర.సం.	సౌకర్యం యొక్క స్వభావం	అకౌంట్ నెంబర్	బకాయి మొత్తము (రూ.లలో)
01	Secured Over Draft	4348280000000064	తేది.31.01.2024 నాటికి రూ.12,33,044.68
02	GECL	4348930000000130	తేది.06.01.2024 నాటికి రూ.77,998.15
	మొత్తం బకాయిలు		రూ.13,11,042.83 పై

స్థిరాస్తుల వివరములు

రిజర్వు ధర రూ.17,85,000/-, ధరావత్తు రూ.1,78,500/- బిడ్ పెంపుదల రూ.25,000/-

[illegible] www.kvb.co.in/Property Under Auction [illegible] (bankauctions.in) [illegible] https://www.bankauctions.in [illegible]

సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) అనుబంధం క్రింద వర్తించే 30 రోజుల అమ్మకం ప్రకటన

[illegible]

తేది: 01-02-2024 | ప్రదేశం : ఆకివీడు | సం/- అధీకృత అధికారి, ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, సంస్మరణ, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
63097 62918
Office mail : tpgadvt@gmail.com